సాక్షి
గ్రేటర్ వరంగల్
(హనుమకొండ - వరంగల్)

ఆదివారం | 1 | జనవరి | 2023



నయా జోష్

కొత్త ఆలోచనలు.
కొంగొత్త ఆశయాలు.
నిన్నటి అనుభవాలు.
రేపటికి గుణపాఠాలు.
వీటన్నింటినీ బేరీజు
వేసుకుంటూ..
గతేడాదికి వీడ్కోలు
పలుకుతూ..
నూతన సంవత్సరానికి
ఘన స్వాగతం పలికారు
గ్రేటర్ వరంగల్ వాసులు.
ఈ ఏడాది అందరి
ఆశయాలు నెరవేరాలని
కోరుకుందాం.

'కొత్త' ఆశయాలతో..

2023లో మరింత ముందుకు సాగుతామంటున్న మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు

కొత్త ఆశయాలు.. సరికొత్త ప్రణాళికలు.. ప్రజా రక్షణకు పెద్దపీట.. ఇవీ జిల్లా మంత్రి, ముఖ్య అధికారుల మనోభావాలు.. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరూ సిద్ధమయ్యారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ నూతన సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలను శనివారం 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే.. - సాక్షిప్రతినిధి, వరంగల్/సాక్షి, వరంగల్

తెలంగాణకు ఆదర్శంగా వరంగల్



అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ఉమ్మడి వరంగల్‌ను తెలంగాణకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతాం. 2022లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖల్లో నిర్వహించిన అనేక కార్యక్రమాలకు దేశస్థాయిలో అవార్డులు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేసి అనేక పథకాలు అమలు చేశాం. జాతీయ రహదారిని కలుపుతూ 70 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి రూ.650 కోట్ల అంచనాతో చేపట్టే పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అభివృద్ధికి ప్రతీ ఏటా రూ.300 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయిస్తోంది. నిధులతో 750 పనులు మంజూరయ్యాయి. అమృత్ పథకం కింద రూ.500 కోట్లు, స్మార్ట్ సిటీ పథకం కింద రూ.2200 కోట్లతో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.1,100 కోట్లతో సెంట్రల్ జైలు స్థానంలో 24 అంతస్తులతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆస్పత్రిని ఆధునికీకరిస్తూ వెయ్యి పడకలతో అభివృద్ధి చేశాం. ఉమ్మడి వరంగల్‌లో విద్య, వైద్యం, సాగునీరు, వ్యవసాయం, ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాల కోసం వేల కోట్లు ఖర్చు చేశాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాం. ఈకృషిలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. 2023లో కూడా అందరూ మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మేలు చేయాలి. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి.

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మహిళల భద్రతకు వర్క్‌షాప్



మహిళల భద్రతపై సిబ్బందికి వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తాం. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హద్దులు మీరుతున్న భూకబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తాం. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిడ్యూర్స్ (ఎస్ఓపీ) నిబంధనల ప్రకారం ఏ భూసమస్యపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై జనవరిలో నల్సార్ విశ్వవిద్యాలయ న్యాయ నిపుణులు, ఉద్యోగ విరమణ పొందిన రెవెన్యూ ఉన్నతాధికారులతో సిబ్బందికి శిక్షణ నిర్వహించనున్నాం. కొత్త ఏడాదిలో లా అండ్ ఆర్డర్ పరంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ నియంత్రణకు 'ఆపరేషన్ రోప్ వే' అమలుకు చర్యలు చేపడుతాం.

- ఏవీ.రంగనాథ్, పోలీస్ కమిషనర్, వరంగల్

స్వచ్ఛ నగరంగా..



వరంగల్ మహానగర ప్రజలకు 2023లో మంచి జరగాలి. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నిండాలి. అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి. గ్రేటర్ నగరాన్ని కొత్త సంవత్సరంలో సరికొత్తగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తాం. స్మార్ట్ సిటీగా రూపుదిద్దుతాం. ఈసారి స్వచ్ఛ ర్యాంకింగ్‌లో ముందుకు దూసుకెళ్లి మరిన్ని అవార్డులు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తాం. చిన్న చిన్న సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతాం.

- గుండు సుధారాణి, మేయర్

జిల్లా అభివృద్ధికి కృషి



వరంగల్ జిల్లాను ప్రగతి బాటలో ఉంచేందుకు కృషి చేస్తాం. వరంగల్ బస్టాండ్‌ను ఆధునిక హంగులు, సౌకర్యాలతో రూ.74.50 కోట్లతో ఈఏడాది త్వరగా పూర్తయ్యేలా చొరవ తీసుకుంటా. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగిరం చేస్తాం. చెత్తను కంపోస్ట్‌గా మార్చి రైతులకు విక్రయించేలా చర్యలు చేపడతాం. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం. అన్ని మున్సిపల్ కేంద్రాల్లో రహదారుల అభివృద్ధి, డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరుస్తాం.

- గోపి, వరంగల్ కలెక్టర్

గ్రేటర్ ఇంజనీర్లకు అంతర్గత బదిలీలు

వరంగల్ అర్బన్: వరంగల్ మహానగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలోని అధికారులకు, సిబ్బందికి అంతర్గత బదిలీలు చేస్తూ శనివారం కమిషనర్ ప్రావీణ్య ఆదేశాలు జారీ చేశారు. సివిల్ అభివృద్ధి పనులకు, తాగునీటి సరఫరాకు ప్రత్యేకంగా అధికారులకు బాధ్యతలు కట్టబెట్టారు. నగరవ్యాప్తంగా ఉన్న 66 డివిజన్లలో ఉన్న అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, టెండర్లు, నిర్వహణ, క్వాలిటీ తదితర పనుల పర్యవేక్షణ బాధ్యతలు ఎస్ఈ పి.కృష్ణారావుకు అప్పగించారు. మరో ఎస్ఈ ఎస్.ప్రవీణ్‌చంద్రకు తాగునీటి సరఫరా విభాగం ఇన్‌చార్జ్‌గా, ఆయన పర్యవేక్షణలో ఈఈ బి.ఎల్ శ్రీనివాస్‌రావును నియమించారు. డీఈలు, ఏఈలు ఆయా డివిజన్లలో క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టాలని సూచించారు.

డీసీసీబీ సేవలు అభినందనీయం

నాబార్డు డీజీఎం శ్రీరాములు



శ్రీరాములును సన్మానిస్తున్న రవీందర్‌రావు, అధికారులు

హన్మకొండ: వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అందిస్తున్న సేవలు, రుణాలు సద్వినియోగం చేసుకుని సాధిస్తున్న ఫలితాలు అభినందనీయమని నాబార్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీరాములు అన్నారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని వరంగల్ డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో మల్టీ సర్వీస్ సెంటర్లు, మహిళా స్వయం సహాయక సంఘాలకు నాబార్డు సాయంతో ఇచ్చిన రుణాలపై సమీక్షించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మల్టీ సర్వీస్ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు నాబార్డు అందించి ఆర్థికసాయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడంలో వరంగల్ డీసీసీబీ ముందు వరుసలో ఉందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు తాము అందుకున్న రుణ సాయాన్ని సకాలంలో చెల్లించాలన్నారు. అధికారులు రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ.. 45 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మల్టీ సర్వీసెస్ సెంటర్లుగా అభివృద్ధి చేసేందుకు నాబార్డు రుణ సాయం అందించిందన్నారు. ఆ రుణాలతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో గోదాముల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంఘాలు, బ్యాంకుల చుట్టూ తిరగకుండా వేగంగా రుణాలు అందిస్తున్నామన్నారు. అనంతరం నాబార్డు డీజీఎం శ్రీరాములును డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సన్మానించారు. సమీక్షలో నాబార్డ్ డీడీఎంలు చంద్రశేఖర్, రవి, బ్యాంకు సీఈఓ చిన్నారావు, జీఎం శ్రీధర్, డీజీఎంలు, ఏజీఎంలు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో డిజిటల్ క్లాస్ రూం

- అకాడమిక్ క్యాలెండర్‌ను ఆమోదించిన గవర్నింగ్ బాడీ

కేయూ క్యాంపస్: హనుమకొండలోని ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల(అటానమస్)లో డిజిటల్ క్లాస్ రూం ఏర్పాటు చేయనున్నారు. శనివారం గవర్నింగ్ బాడీ చైర్మన్, కేయూ మాజీ వీసీ ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి అధ్యక్షతన జరిగిన కళాశాల ఎనిమిదో గవర్నింగ్ బాడీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే, 2022 – 23 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్‌పై చర్చించి ఆమోదించారు. 2021 – 22 ఆర్థిక సంవత్సరం ఆదాయం, ఖర్చులు, పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలపై చర్చించారు. అదేవిధంగా అన్ని విభాగాలకు కలిపి 25 కంప్యూటర్లు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. కళాశాల న్యాక్‌కు వెళ్లనున్న నేపథ్యంలో మౌలిక వసతుల కల్పన, మెటీరియర్ కొనుగోలు, కళాశాల బిల్డింగ్ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు నిట్ నుంచి నిపుణులను పిలిపించి మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్, గవర్నింగ్ బాడీ సెక్రటరీ బన్న అయిలయ్య, యూజీసీ నామినీ హెచ్ఎస్‌బీ గర్వాల్, ఉత్తరఖండ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఎస్పీ సింగ్, కేయూ నామినీగా పాలకమండలి సభ్యురాలు సుమతి, ఉమామహేశ్వరి, కేయూ సోషల్, సైన్స్ డీన్ శ్రీనివాస్, చార్టెడ్ అకౌంటెంట్ త్రిపురనేని గోపిచంద్, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య, డాక్టర్ రాజు, డాక్టర్ గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ దొరికాడు..



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

హసన్‌పర్తి: కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ నుంచి ఇటీవల పరారైన దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. వివరాలను హనుమకొండ ఏసీపీ కిరణ్‌కుమార్ వెల్లడించారు. హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తికి చెందిన చిదిరిక అరవింద్ పలు కేసుల్లో నిందితుడు. ఇటీవల కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ఇళ్లల్లో చోరీ చేశాడు. సుబేదారిలోని ఓ ఇంట్లో 15తులాల బంగారు ఆభరణాలు, హైదరాబాద్ కూకట్‌పల్లి హౌజింగ్ కాలనీల్లో చోరీలు చేశాడు. దీంతో వారం రోజుల క్రితం పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్‌కు తీసుకురాగా కళ్లు కప్పి పారిపోయాడు. ఈ క్రమంలో శనివారం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే, అరవింద్ దొంగతనం చేసిన 30 తులాల బంగారు ఆభరణాలు, 10తులాల వెండి ఖరీదు చేసిన హైదరాబాద్‌కు చెందిన మత్రిపల్లి అమరేందర్, మందుల శ్రీధర్‌ను సైతం అరెస్ట్ చేసి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

బెదిరించిన కేసులో ఐదుగురు అరెస్ట్



వరంగల్ క్రైం: హనుమకొండ ఫారెస్ట్ కార్యాలయ ఆవరణలో మృతదేహాన్ని అడ్డుగా పెట్టి మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, లేదంటే చంపుతామని బెదిరించిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ షూకూర్ తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 25న మహబూబాబాద్ అటవీశాఖకు చెందిన వాహనం ఢీకొట్టడంతో వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌కు చెందిన పొగుల కోటి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతుడి బంధువులు, స్నేహితులు మృతదేహంతో హనుమకొండ సుబేదారిలో గల అటవీశాఖ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. మృతదేహాన్ని అడ్డు పెట్టి అధికారులు కార్యాలయానికి రాకుండా విధులకు ఆటంకం కలిగించారు. మృతుడి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని లేదంటే చంపుతామని బెదిరింపులకు దిగారు. దీంతో భయాందోళకు గురైన అటవీశాఖ రేంజ్ అధికారి మృతుడి బంధువులు, స్నేహితులపై సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. శనివారం వారిలో పొగుల రాజు, పొగుల మల్లమ్మ, రెడ్డిబోయిన రాజు, పోతు వినయ్‌కుమార్, సామబోయిన రాంబాబును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం పెరకవాడకు చెందిన వడ్నాల గట్టయ్య(55) ఇటీవల అదృశ్యమయ్యాడు. బంధువులు, స్నేహితులు ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు శనివారం మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు రాక్ క్లైంబింగ్

వరంగల్ అర్బన్/హనుమకొండ కల్చరల్: కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఆధ్వర్యంలో జైన్ గుట్ట(అగ్గలయ్య గుట్ట) వద్ద ఆదివారం(నేడు) రాక్ క్లైంబింగ్, హైకింగ్, రాపెల్లింగ్ నిర్వహించనున్నట్లు ఈఈ భీంరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని, ఆసక్తి ఉన్నవారు 87900 05439 నంబర్‌లో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఫీజు రూ.250గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

డీఈఈ సెట్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

విద్యారణ్యపురి: డీఈఈ సెట్ రాసి గతంలో మొదటి దశ కౌన్సెలింగ్‌కు హాజరుకాని అభ్యర్థులు జనవరి 3న సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావొచ్చని హనుమకొండలోని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డైట్ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, అభ్యర్థులు ఆన్‌లైన్ అప్లికేషన్ ఫామ్, హాల్ టికెట్, ర్యాంకు కార్డు, టెన్త్, ఇంటర్ మెమోలు, టీసీ, స్టడీ సర్టిఫికెట్లు, ఇన్‌కం సర్టిఫికెట్‌తో హాజరుకావాలన్నారు. జనవరి 5నుంచి 7 వరకు వెబ్ ఆప్షన్లు, 13న సీట్ల కేటాయింపు, 21 నుంచి 24 వరకు సీటు లభించిన కళాశాలలో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. అలాగే, బి కేటగిరీ సీట్ల భర్తీ కోసం జనవరి 3న ప్రైవేట్ కళాశాలలు నోటిఫికేషన్ జారీ చేస్తాయని తెలిపారు. 5 నుంచి 9వరకు దరఖాస్తుల స్వీకరణ, 17న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు.

కార్మికుడి ఆత్మహత్య

హసన్‌పర్తి: మండలంలోని అన్నాసాగరం సమీపంలోని కోళ్ల పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన నితీష్(30) కొంతకాలంగా ఇక్కడ పని చేస్తున్నాడు. పనిముగించుకున్నాక తాను ఉంటున్న గదిలోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. కార్మికుల మధ్య గొడవలే ఆత్మహత్య కారణంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న ఎస్సై భరత్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ జరుపుతున్న తెలిపారు.

ఇల్లు అద్దెకు ఇచ్చి ఇబ్బందులు పెడుతున్నారు..

హసన్‌పర్తి : హాస్టల్ నిర్వహణ కోసం ఇల్లు అద్దెకు ఇచ్చి నెల రోజులు కూడా కాలేదని, ఇంతలోనే ఇంటి యజమాని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశాడు. భట్టుపల్లికి చెందిన నాగపురి ప్రేమ్‌కుమార్ భీమారానికి చెందిన సబితారాణికి చెందిన మూడంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకుని ప్రైవేట్ బాయ్స్ హాస్టల్ నిర్వహిస్తున్నాడు. నాలుగు రోజులుగా సబితారాణితో పాటు ఆమె భర్త రాజయ్య, ఇద్దరు కుమారులు హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శనివారం ఉదయం హాస్టల్‌లోకి ప్రవేశించి విద్యార్థుల సామానులను బయటపడేశారు. దీంతో హాస్టల్ నిర్వాహకుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఇదిలాఉంటే భవన యజమాని చర్యకు నిరసనగా విద్యార్థులు హాస్టల్ ఎదుట బైటాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

బిల్డింగ్ అమ్మబడును

- వరంగల్ కరీమాబాద్ ఉర్సు దర్గా దగ్గరలో మెయిన్ రోడ్డు తూర్పు ఫేసింగ్ గల 200 గజాల బిల్డింగ్ అమ్మబడును. వివరాలకు వెంటనే సంప్ర॥ 6300185339, 9347219693. [W-775936]

PLOT FOR SALE

- హసన్‌పర్తి కాలనీ RTC కాలనీ St.Marys హైస్కూల్ దగ్గర 231 చ॥గ॥ల W/F 30 ft రోడ్లు రెండువైపుల గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్ సంప్ర॥ 9391993271. [W-775755]
- మామునూర్‌లో అభివృద్ధి చేసిన కుడా లే అవుట్ 263, 228, 200, 165, 134 గజాల ప్లాట్లకై. సెల్: 9032111600. [W-775754]
- షాద్‌నగర్ (రంగారెడ్డి జిల్లా) సమీపంలో **BBG** (బిల్డింగ్ బ్లాక్స్) లోని ప్లాట్లు కొనబడును, అమ్మబడును. సెల్. 8309715131, 9010707747. [J-1303]

SERVICES

డాక్యుమెంట్స్ పోయినవి

- **నేను, మహ్మద్ గూలాం,** S/o: గూలాం దస్తగిరి, వ: 68 సం॥, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయ్, ఇ.నెం.10-5-175, గిర్మాజీపేట, వరంగల్ జిల్లా. నా అవసర నిమిత్తం ఆటోలో గిర్మాజీపేట నుండి రత్న హోటల్ వరకు ప్రయాణిస్తున్న క్రమంలో ఒరిజినల్ ల్యాండ్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 479/1984, గ్రా॥ గొర్రెకుంటలో గల స్థలానికి సంబంధించినవి మం॥ గీసుగొండ, వరంగల్ జిల్లా చెందినవి. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో నా సెల్ నెం.9849571983 కి సంప్రదించి తగిన పారితోషికం అందించబడును. [W-1144033]

VISION WATER PURIFIER

- **New year Offers 50% Discount** All Purifier Sales & Service, Cell: 8499004848, 9652104848. [WA-6452]

FINANCE

- హౌసింగ్, బిజినెస్, పర్సనల్, మార్టిగేజ్ & ఉద్యోగస్తులందరికి పర్సనల్ ఋణాలు ఏ బ్యాంకులలో అయినా ఇప్పించబడును & IT Returns, GST License చేయబడును. పద్మావతి ఫైనాన్స్-WGL. 9618767116 [W-775931]

OLD AGE HOME

- స్టార్ ఓల్డ్ ఏజ్‌హోమ్/ హోంకేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషెంట్‌లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి ఇంటి పని, వంట పని, చేయుటకు, మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని, స్త్రీ, పురుషులను పంపించగలము. సెల్ నెం: 8897730132, 8186926067. [W-775756]

BUSINESS OFFER

- మీ ఖాళీ సమయాన్ని సైతం డబ్బుగా మార్చుకోవాలనుందా? మీరు ఫ్రీగా ఉండే సమయంలో నెలకు 10,000 నుండి 30,000 వేల సంపాదించండి. మీకు అన్ని రకాల స్కిల్స్ ఇచ్చి, మీ జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చే అవకాశం మా దగ్గర ఉంది. Entry Fee 100 రూ/- Ph: 9701715710 అనిత [W-775937]
- ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

CHANGE OF NAME

- **I, Kumbham Satyanarayana, S/o.** Kumbham Ramreddy, R/o. 1-8-151/2, Balasamudram, Hanamakonda, Warangal Urban, Telangana - 506001, have Changed my Name and shall hereafter be known as Kumbham Satyanarayana Reddy for all Proposes. [HA-7845]

WANTED

- కిరాణం & జనరల్ స్టోర్స్‌లో పని చేయుటకు 1సం॥ అనుభవం గల స్త్రీ/పు॥ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వరంగల్ లోకల్ వారికి మాత్రమే. యువరాజ్ కిరాణం, అండర్‌బ్రిడ్జ్ దగ్గర, WGL, 9490133696. [W-775892]
- **Wanted ITI Civil / Diplomo Civil** Holder To Work at Bank Valuers Office Warangal Send Resume, Whatsapp No : 95057 99599 [V- 776958]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776225]
- అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-338]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/- రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

- ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్‌ను చూసుకోవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888. [H-786810]
- అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661 [HA-789]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ	9505507558
	9010144453
వరంగల్	9705748198
నర్సంపేట	9505507558
జనగామ	9951602871
మహబూబాబాద్	9010144453
జయశంకర్ భూపాలపల్లి	9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.